క్లుప్తంగా

ప్రణాళికతో చదివితే విజయం తథ్యం

జమ్మలమడుగు: ప్రణాళికాతో చదివితే విజయం సాధించవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ గాలి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని తొగట వీర క్షత్రియ కల్యాణ మండపంలో తొగట వీర క్షత్రియులలో నిరుపేదలైన 125 మంది విద్యార్థులకు రూ. 15 వేల చొప్పున స్కాలర్ షిప్ పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని తొగట వీర క్షత్రియుల గురువుదివ్య జ్ఞానానందగిరి స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నూతన క్యాలెండర్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో మల్టీ కలర్ క్యాలెండర్‌ను తీసుకురావడం అభినందనీయమన్నారు. విద్యార్థుల సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని విద్యార్థి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సాయిదత్త, రాష్ట్ర కార్యదర్శి షాహిద్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రుద్రసేన రెడ్డి, కడప నగర అధ్యక్షుడు శివారెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరు అంధులకు వెలుగు



మృతురాలి కుటుంబసభ్యుల నుంచి కార్నియాలను అందుకుంటున్న రాజు

పులివెందుల టౌన్ : నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చునని నేత్ర సేకరణ కేంద్ర అధ్యక్షుడు రాజు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జడలమ్మ వీధికి చెందిన యల్లటూరు మునికాంతమ్మ (75) మరణించడంతో ఆమె భర్త లక్ష్మిరెడ్డి, కుమారులు చిరంజీవిరెడ్డి, గిరినాథరెడ్డి నేత్ర దానానికి అంగీకరిస్తూ రాజుకు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి మునికాంతమ్మ మృతదేహం నుంచి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రికి పంపించారు. సేవా సమితి సభ్యులు, బంధువులు, సన్నిహితులు పాల్గొన్నారు.

● దారంతా మంచు తెరలు



కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలో మంచులో హెడ్‌లైట్ల వెలుగులో వెళ్తున్న బస్సు



జమ్మలమడుగు-ముద్దనూరు రహదారిలో..



పెద్దపసుపుల-జమ్మలమడుగు రహదారిలో దట్టంగా కురుస్తున్న పొగమంచు

పట్టణం, పల్లె వక్క విముకునేవేళ మంచు పరదా తొలగలేదు. దట్టమైన పొగ మంచును దాటి రాలేక సూర్యుడు బద్దకించాడు. బారెడు పొద్దెక్కినా ఆదివారం ఉదయం మంచు ముసుగు తొలగలేదు. మంచు కురిసిన సమయంలో రహదారుల్లో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దారి కనబడనంతగా మంచు కురవడంతో లైట్లు వేసుకొని ప్రయాణించారు వాహనదారులు. తెల తెల్లవారుజాము నుంచి ఉదయం 8గంటల వరకు మంచు కురుస్తుండటంతో పదడుగుల దూరంలో ఉన్న మనిషి కూడా కనిపించనంత మంచు కప్పేసింది. ప్రకృతి అందాలను ఔత్సాహికులు ఆస్వాదిస్తున్నారు. మరో వైపు పంట పొలాలపై దట్టంగా పొగ మంచు కురుస్తుండటంతో పప్పు శనగ రైతులు ఆందోళన చెందుతున్నారు. పూత, పిందె దశలో పొగమంచు కారణంగా పూత రాలిపోయే ఆస్కారం ఉందని వాపోతున్నారు.

– జమ్మలమడుగు, కమలాపురం, పెద్దముడియం

వైఎస్సార్‌సీపీకి పూర్వ వైభవం తెస్తాం



పుష్పనాథరెడ్డిని సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పులివెందుల రూరల్ : వైఎస్సార్‌సీపీకి పూర్వ వైభవం తెస్తామని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎం.పుష్పనాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పుష్పనాథరెడ్డిని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బలరామిరెడ్డి, రసూల్, మహేశ్వరరెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా పుష్పనాథరెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చినందుకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి రుణపడి ఉంటానని ప్రకటించారు. మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాపయ్య, వేణుగోపాల్, ఆర్‌సీడీఎస్ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వాసుదేవరెడ్డి

వీరపునాయునిపల్లె:మండలంలోని అలిదెన గ్రామానికి చెందిన పీతాంబరి వాసుదేవరెడ్డిని జిల్లా వైఎస్సార్‌సీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీగా ఆ పార్టీ అధిష్ఠానం నియమించింది. ఆదివారం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ తనకు పార్టీలో స్థానం కల్పించిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

దివ్యాంగులకు చేయూతనివ్వడం అభినందనీయం



దివ్యాంగులకు సరుకులను పంపిణీ చేస్తున్న డీఎస్పీ

పులివెందుల టౌన్ : దివ్యాంగులకు చేయూతనివ్వడం అభినందనీయమని పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ పేర్కొన్నారు. ఆదివారం అంధుల లిపి ప్రదాత లూయి బ్రెయిలీ జయంతి ఉత్సవాల్లో భాగంగా పులివెందుల పట్టణం ముద్దనూరురోడ్డులో ఉన్న దివ్యాంగుల కమ్యూనిటీ భవనంలో రూరల్ సీఐ ఎన్వీ రమణ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ హాజరై లూయి బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి దివ్యాంగులకు పంచిపెట్టారు. రూరల్ సీఐ ఎన్వీ రమణ అందించిన నిత్యావసర సరుకులను పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ చేతుల మీదుగా దివ్యాంగులకు పంపిణీ చేశారు. దివ్యాంగుల శిక్షణా కార్యక్రమాలకు తనవంతు సాయంగా రూ.10వేలను విరాళంగా డీఎస్పీ ప్రకటించారు. దివ్యాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకట సుబ్బయ్య, సునీల్, కానిస్టేబుల్ పురుషోత్తమరెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

వల్లూరు: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రభుత్వ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులకు పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పీఆర్ఎస్ వైఎఫ్) జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. పీఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం వల్లూరులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

పులివెందుల టౌన్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసేందుకు యువతకు ముందుకు రావాలని రక్తనిధి మెడికలాఫీసర్ డాక్టర్ దీపికారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట గంగమ్మ ఆలయం వద్ద చలపతి, తిరుమల్లేశ్వరి దంపతుల కుమారుడు అభిరామ్ పుట్టిన రోజు సందర్భంగా వారు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వీరారెడ్డి, సేవా సమితి అధ్యక్షుడు రాజు, రక్తనిధి సిబ్బంది, సేవా సమితి సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్ మేళా విజయవంతం

వేంపల్లె : పులివెందులలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైందని ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా పేర్కొన్నారు. ఆదివారం పులివెందులలో 2 వేల మందికిపైగా యువత జాబ్ మేళాలో పాల్గొన్నారు. జాబ్ మేళ సజావుగా నిర్వహించడంలో ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిబుల్ ఐటీ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.

క్రీడలతో ఆత్మవిశ్వాసం

కమలాపురం: క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు, ఆరోగ్యాన్ని సమకూరుస్తాయని నిస్సీ ప్రొఫెటిక్ మినిస్ట్రీస్ ఫౌండర్ బ్రదర్ సునీల్ దత్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆదివారం చర్చి ప్రత్యేక ఆరాధన అనంతరం ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ స్వాతి, చర్చి సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

శ్వాసపై ధ్యాస నిలిపితే సంపూర్ణ ఆరోగ్యం



ధ్యానం ప్రాముఖ్యతను వివరిస్తున్న రఘురామారావు

పులివెందుల టౌన్ : ప్రతి ఒక్కరూ తమ శ్వాసపై ధ్యాస నిలిపితే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని తిరుపతి పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ అధ్యక్షుడు కంచి రఘురామారావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక శ్రీసరస్వతి విద్యా మందిరంలో సుభాష్ పత్రీజీ నేతృత్వంలో పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ ఆధ్వర్యంలో ధ్యాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామారావు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో పాటు ధ్యానమార్గం గొప్ప అనుసరణీయమని పేర్కొన్నారు. పత్రీజీ ఆశయాలను, లక్ష్యాలను ముందుకుతీసుకెళ్లే విధంగా తాము కృషి చేస్తున్నామన్నారు. టీటీడీ టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ బాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ముఖ్యంగా సానుకూల దృక్పథాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు. బెంగళూరు, తిరుపతి, అనంతపురం తాడిపత్రి, ప్రొద్దుటూరు, పులివెందులకు చెందిన ధ్యాన గురువులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో సామాజిక, ఆర్థిక భద్రత



ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నినాదాలు చేస్తున్న నాయకులు

వల్లూరు: ఎస్సీ వర్గీకరణతో ఎస్సీల్లోని అన్ని ఉప కులాలలకు సామాజిక, ఆర్థిక భద్రత ఉంటుందని దేవీస్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓబులేసు పేర్కొన్నారు. వల్లూరులో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీల్లోని ఒక ఉపకులం వారు పేర్కొనడం హాస్యాస్పదమని, సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకోమని తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాజ్యాంగం గురించి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. వర్గీకరణను అడ్డుకోవడం మంచిది కాదని సూచించారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, సుబ్బరాయుడు, నాగ సుబ్బయ్య, సి.వెంకటసుబ్బయ్య, విజయ భాస్కర్ పాల్గొన్నారు.

పశువుల సంరక్షణకు టీకాలు అవసరం

పులివెందుల టౌన్ : పశువుల సంరక్షణకు టీకాలు ఎంతో అవసరమని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.నరేంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో ఫుడ్‌అండ్ సైన్స్, టెక్నాలజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవా పథకంలో భాగంగా ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.నరేంద్రారెడ్డి పాల్గొని పశువుల సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. సమతుల్యమైన పోషకాలు కలిగిన ఆహారం, పరిశుభ్రమైన నీరు తగిన మోతాదులో పశువులకు అందించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ జయమ్మ, అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, పీడీ డాక్టర్ రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో యర్రగుంట్ల



యర్రగుంట్ల పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో నిర్మించిన విశాలమైన రోడ్లు



యర్రగుంట్ల మున్సిపల్ భవనం

ఎర్రగుంట్ల: యర్రగుంట్ల పట్టణంలో అభివృద్ధి దుసుకోపోతుంది. విద్య పరంగా యర్రగుంట్ల ముందంజలో ఉంది. ప్రస్తుతం విద్య పరంగా ప్రభుత్వ పాఠశాల, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.

నాపరాయి పరిశ్రమ: యర్రగుంట్ల పరిసరాల్లో లభించే నాపరాయికి దేశ విదేశాలలో గుర్తింపు ఉంది. ఇక్కడ గనుల నుంచి తయరైన నాపరాయిని పాలీ స్మీషన్‌ల ద్వారా అందంగా తయారు చేసి దేశవిదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రస్తుతం పాండిచ్చేరి, తమిళనాడు రాష్ట్రాలలో నాపరాయి బండలు అధికంగా ఎగుమతి అవుతున్నాయి. ఈ నాపరాయి పరిశ్రమపై అనేక మంది ఆధారపడి ఉపాధి పొందుతున్నారు.

దినాదినాభివృద్ధి చెందుతున్న పట్టణం

యర్రగుంట్ల పట్టణం గతంలో గ్రామ పంచాయితీగా ఉండేది. తర్వాత నగర పంచాయతీగా మారింది. దీంతో పట్టణంలో అన్ని రోడ్లు, వీధులు వృద్ధి చెందాయి. ఇతర ప్రాంతాల నుంచి చాలా మంది ఇక్కడికి వచ్చిన కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రైల్వే ట్రాక్‌పై రైల్వే ఓవర్‌బ్రిడ్జిని నిర్మించారు. కొత్తగా మున్సిపల్ భవవాన్ని నిర్మించారు. ఒకప్పుడు వ్యవసాయ మార్కెట్ యార్డు కమాలాపురం ఉండేది. ప్రస్తుతం యర్రగుంట్ల, ముద్దనూరు. కొండాపురం మండలాలను కలుపుతూ యర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేశారు రైతులకు అందుబాటులోకి తెచ్చారు. పట్టణ ప్రజలకు నీటి సదుపాయం కోసం పెన్నానదిలో ఆదినిమ్మాయపల్లి వద్ద ప్రత్యేక స్కీంలు ద్వారా యర్రగుంట్ల ప్రజలకు తాగు నీటిని అందిస్తున్నారు. అంతేకాక పట్టణంలో ప్రత్యేక పట్టణ వైద్యారోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి వైద్య పరంగా ప్రజలు అన్ని సదుపాయలు కల్పించారు.